02-08-2005

ఆర్‌బిఐ/2005-06/89

డిబిఓడి.నెం. ఎఎమ్‌ఎల్. బి.సి. 23 /14.01.064/2005-06

షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకుల ప్రధాన కార్య నిర్వాహకులు

(ఆర్‌ఆర్‌బిలతో సహా)

ఆర్యా,

**వరద బాధితులకు బ్యాంకు ఖాతాలు తెరిచే ఏర్పాట్లు**

29-11-2004న జారీ అయిన సర్క్యులర్ (గసీపత్రం) డిబిఓడి నెం. ఎఎమ్‌ఎల్ బిసి 58/14.01.001/2004-05లో **మీవితె/కెవైసి మార్గ దర్శకాలు-అక్రమ** ద్రవ్య చెలామణీ వ్యతిరేక ప్రమాణాల గురించిన అంశాలున్నాయి. వీటి ఆధారంగా బ్యాంకులు ఖాతా తెరిచేందుకు వినియోగదారు గుర్తింపు పద్ధతి మరియు వినియోగదారు అంగీకార విధానం రూపొందించుకోవాలి.

2. మహారాష్ట్రలో కనివిని ఎరుగని వరదలవల్ల ఎంతో మంది ప్రభావితులు కావడం మీకు తెలిసిందే. ఈ వరదబాధితులకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 50 వేల నుంచి రెండు లక్షల వరకు చెక్కు రూపంలో సాయం చేసింది. వీరికి బ్యాంకు ఖాతాలు లేకపోవచ్చు. త్వరగా ఖాతాలు తెరవాల్సి ఉంటుంది. వైపరీత్యాలను దృష్టిలో ఉంచుకొని, ఉపశమనంగా బ్యాంకులు కనీస నియమాలు పాటించి వరద బాధితులకు ఖాతాలు త్వరగా తెరవాలి. ఖాతా తెరవడానికి ఈ నియమాలు పాటించవచ్చు.

- ఎ) మరో ఖాతదారు పరిచయం **లేదా**
- బి) గుర్తింపు పత్రాలు - ఓటర్ గుర్తింపుకార్డు లేదా డ్రైవింగ్ లైసెన్సు, కార్యాలయం, కంపెనీ, పాఠశాల, కళాశాల జారీ చేసిన గుర్తింపు కార్డు, దీనితోపాటు చిరునామా కలిగి ఉన్న విద్యుత్ బిల్లు, రేషన్‌కార్డు మొ॥ **లేదా**
- డి) పేరా 2 (బి) లో పేర్కొన్న పత్రాలున్న ఇద్దరు పొరుగువారి పరిచయం **లేదా**
- డి) పైవి ఏవీ లేని పక్షంలో బ్యాంకును సంతృప్తిపరిచే ఇతర సాక్ష్య పత్రం.

మీ విధేయుడు

**(ప్రశాంత్ శరణ్)**

చీఫ్ జనరల్ మేనేజర్